క్లుప్తంగా

11 మంది వలంటీర్లు రాజీనామా


రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

పెద్దపంజాణి: మండలంలోని నాగిరెడ్డిపల్లె సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 11 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. వారు మాట్లాడుతూ, గడచిన ఐదేళ్లుగా కుల మతాలు, పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేశామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ అందేలా బాధ్యతగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించామన్నారు. సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న తమను కించపరుస్తూ, నిందలు వేసిన కూటమి నేతల వైఖరికి నిరసనగా రాజీనామాలు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా వెంకటేగౌడ, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలపై అవగాహన


గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనాథ్

రామకుప్పం: వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలపై మండలంలోని బల్లలో శుక్రవారం సాయంత్రం డీఎస్పీ శ్రీనాథ్ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఓటింగ్‌కు అందరూ సహకరించాలన్నారు. ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు వేయాలన్నారు. ఓటర్లకు తామున్నామంటూ పోలీసులు భరోసా కల్పించారు. అలాగే ఎన్నికలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కుప్పం రూరల్ సీఐ ఈశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐ శివకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కుప్పం రూరల్: కడపల్లె 220 కేవీ సబ్ స్టేషన్‌లో శనివారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు మరమ్మతులు చేయనున్న దృష్ట్యా కుప్పం, శాంతిపురం మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ చంద్రశేఖర్ చెప్పారు. ఆ సమయంలో అప్పుడప్పుడు గంట పాటు అంతరాయం కలిగే అవకాశం ఉందని, రైతులు, వినియోగదారులు దీనికి సహకరించాలని కోరారు.

వడపోతలో 3 నామినేషన్ల తిరస్కరణ

కుప్పం: సార్వత్రిక ఎన్నికల్లో కుప్పం అసెంబ్లీ నియోజవర్గానికి 18 మంది అభ్యర్థులు 32 నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం నామినేషన్ల వడపోత (స్క్రూటినీ) కార్యక్రమం ఎన్నికల అధికారి శ్రీనివాసులు నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం లేవని 3 నామినేషన్లను తిరస్కరించారు. చివరకు 15 మంది అభ్యర్థులు కుప్పం అసెంబ్లీ బరిలో ఉన్నట్టు ఆర్‌ఓ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటిస్తామన్నారు.

పలమనేరులో ఐదు..


నామినేషన్ల వడపోతలో ఆర్వో మనోజ్‌రెడ్డి

పలమనేరు: పలమనేరు శాసనసభ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నామినేషన్ల వడపోతలో ఐదింటిని తిరస్కరించినట్టు రిటర్నింగ్ ఆఫీసర్ మనోజ్‌రెడ్డి తెలిపారు. మొత్తం 19మంది 33 నామినేషన్లు దాఖలు చేయగా వీటిలో నిబంధనల ప్రకారం లేవని గుర్తించి ఐదింటిని తిరస్కరించామని, 14మంది నామినేషన్లు ఆమోదించినట్టు తెలిపారు. 29న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత బరిలో నిలిచే అభ్యర్థుల తుదిజాబితాను విడుదల చేయనున్నట్టు తెలిపారు.

వైఎస్సార్ సీపీతోనే
మైనారిటీల అభ్యున్నతి

- ఫ్యాను గుర్తుకు ఓటేసి మళ్లీ జగనన్నను గెలిపించుకుందాం
- మైనారిటీల రిజర్వేషన్లపై విషం చిమ్ముతున్న బీజేపీ
- బీజేపీతో సహా కూటమికి బుద్ధి చెప్పండి
- ఎన్నికల ప్రచారంలో పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ



ఎన్నికల ప్రచారంలో వెంకటేగౌడను ఆశీర్వదిస్తున్న మైనారిటీ మహిళలు

పలమనేరు: మైనారిటీల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇచ్చింది..మేలు చేసింది.. చేసేదీ వైఎస్సార్ సీపీ నేనని పలమనేరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అభ్యర్థి వెంకటేగౌడ పునరుద్ఘాటించారు. శుక్రవారం పట్టణంలోని11,15,10 వార్డుల్లో ఎమ్మెల్యే ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లను వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ, మైనారిటీలకు విద్యలో 4 శాతం రిజర్వేషన్లను కల్పించి, ఎందరో పిల్లల ఉన్నత విద్యకు బాటలు వేయడమే కాకుండా ఉద్యోగాలు పొంది, జీవితంలో వారు నిలదొక్కుకునేలా చేసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వారి హృదయాల్లో చిరస్మరణీయులయ్యారని స్మరించారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంతకు మించి మైనారిటీలకు అన్ని సంక్షేమ పథకాల ఫలాలు అందజేసి మనసులు గెలిచారన్నారు. అంతేకాకుండా రాజకీయాల్లో సైతం మైనారిటీలకు పెద్దపీట వేశారని, డిప్యూటీ సీఎం పదవినిచ్చిన ఘనత సైతం జగనన్నకే దక్కిందన్నారు. ఇప్పుడు మైనారిటీ రిజర్వేషన్లపై బీజేపీ విషం చిమ్ముతోందని, తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తామని ప్రధాన నేతలే ప్రకటించడం చూస్తే మతతత్వ పార్టీగా బీజేపీ మైనారిటీలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. కూటమితో బీజేపీ జత కట్టిన నేపథ్యంలో టీడీపీకి ఓటేస్తే అది నేరుగా బీజేపీ ఖాతాలోకి చేరుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని మతతత్వ కూటమికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

మసీదులో మైనారిటీ నేతలతో నమాజు

15వ వార్డులోని పెద్దమసీదులో మైనారిటీ నాయకులతో కలసి శుక్రవారం నమాజులో వెంకటేగౌడ పాల్గొన్నారు. ఈ ప్రచారాల్లో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, పట్టణ మాజీ కో–ఆర్డినేటర్ సీవీ కుమార్, సూపర్ బజార్ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ పవిత్ర, గణేష్ యాదవ్, ఫైరోజ్, పట్టణ కన్వీనర్ జాఫర్, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, మాజీ కన్వీనర్ మండీసుధా, మున్సిపల్ వైస్ చైర్మన్లు, సచివాలయాల కన్వీనర్లు, ఆవార్డు కౌన్సిలర్లు కమాల్, కోదండరామయ్య, ఇతర వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాలు పాల్గొన్నాయి.


వృద్ధుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

'టీ' ఉత్సాహం

ఇక, ఎన్నికల ప్రచారంలో చేస్తూ ఉదయం ఆర్టీసీ డిపో సమీపంలోని దాము టీకొట్టు వద్ద కొంత సేపు ఆగారు. కొట్టులోకి వెళ్లి ఎమ్మెల్యే సరదాగా మసాలా టీ సిద్ధం చేశారు. పార్టీ శ్రేణులు టీ పుచ్చుకుని మళ్లీ ఉత్సాహంగా ముందుకు కదిలారు. అలాగే మార్కెట్‌లో చింతపండు, మిరపకాయలు, టమాటా వ్యాపారులు, రైతులతో ముచ్చటించారు. దోరణాల చంగన్న వీధిలో బుట్టలు అల్లుతున్న వృద్ధుడితో మాట్లాడారు.


టీ దుకాణంలో టీ కలుపుతూ ఎమ్మెల్యే

తనను గెలిపించాలని కోరిన వెంకటేగౌడను ముస్లిం మైనారిటీ మహిళలు జీతే రహో బేటా..అని ఆశీర్వదించారు.


వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కీలక నేతలతో ఎమ్మెల్యే వెంకటేగౌడ

వైఎస్సార్‌సీపీలో చేరిక

పలమనేరు: స్థానిక 15వ వార్డుకు చెందిన టీడీపీ కీలక నేతలు బీఆర్‌సీ శ్రీనివాసులు(బెల్లం శీనా), మోహన్, గోపి,శివా స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తామంతా పలమనేరులో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేస్తామని వారు చెప్పారు.

పాలిసెట్‌కు సర్వం సిద్ధం

పలమనేరు: పలమనేరులో శనివారం నిర్వహించనున్న పాలిసెట్‌కు సర్వం సిద్ధం చేసినట్టు కో–ఆర్డినేటర్ డాక్టర్ మహమూద్ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో 1463 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ నిర్వహించే పరీక్షకు విద్యార్థులు ఆయా కేంద్రాలకు పది గంటలకల్లా చేరుకోవాలని తెలిపారు.

భరత్ గెలుపు కోసం..
ప్రచారం.. కుటుంబ సపరివారం


భరత్ తరఫున ప్రచారం చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు, పార్టీ నాయకులు

- ఒక్క అవకాశం అంటూ ఓటర్లను అభ్యర్థన
- జనం దృష్టిని ఆకర్షించిన ప్రచారం

కుప్పం రూరల్: కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ ఎన్నికల ప్రచారంలో ఒక్కసారిగా దూకుడు పెంచారు. ఇప్పటివరకు తల్లి పద్మమ్మ, సతీమణి దుర్గ భరత్ గెలుపు కోసం ప్రచారం చేస్తుండటం విదితమే. శుక్రవారం అటు కుటుంబ, బంధువర్గ పరివార సమేతంగా పెద్దసంఖ్యలో ప్రచారం చేయడం ప్రజల దృష్టిని ఆకర్షించింది. కుప్పం మండలం అడవిబూదుగూరు పంచాయతీలో భరత్‌తో పాటు కుటుంబ సభ్యులు జోరుగా ప్రచారం చేశారు. ‘మంచోడు..బుద్ధిమంతుడు..యువకుడు.. చదువరి అయిన మా భరత్‌కు ఒక అవకాశం ఇచ్చి, గెలిపిస్తే కుప్పం ప్రజలకు రుణపడి ఉంటాం.. భరత్ మీకు సేవ చేసి మీ రుణం తీర్చుకుంటాడు’’ అని అభ్యర్థిస్తూ ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. చిన్నతనం నుంచి తన తండ్రి చంద్రమౌళిలా ఎదుటి వారికి మేలు చేయడమే తప్ప, శత్రువుకు అయినా హాని చేయని స్వభావం భరత్‌ది అని ఓటర్లకు వివరించారు. వారి ప్రచారం జనం దృష్టిని బాగా ఆకర్షించింది. వారికి కర్పూర హారతులతో ప్రజలు స్వాగతం పలికారు. ప్రచారంలో ప్రధానంగా భరత్ తల్లి పద్మమ్మ, తమ్ముడు శరత్, భరత్ పెద్దమ్మ విజయారెడ్డి, కూతురు ఆరా కృష్ణ, భరత్ సతీమణి దుర్గ తరఫున బంధువుల్లో దుర్గా నానమ్మ ఇందిర, దుర్గ అమ్మమ్మ ఉషా ఠాకూర్, అమ్మ చేతనా ఠాకూర్, అత్త పూర్ణిమ, పెద్దమ్మ సంగీత ఠాకూర్‌తో పాటు మరికొంత మంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మంచి చేసుంటే ఓటేయండి..

‘గత ఐదేళ్ల నుంచి కుప్పంలోనే ఉంటున్నా.. అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించా. ఎందరికో మంచి చేశా.. సీఎం జగనన్న సహకారంతో గత ప్రభుత్వం కంటే మించి అభివృద్ధి చేశాం..మంచి చేశానని భావిస్తే ఓట్లు వేసి గెలిపించండి’’ అని భరత్ ఓటర్లను కోరారు. అడవిబూదుగూరు పంచాయతీ కేంద్రంతోపాటు వినాయకపురం, ఎస్సీ కాలనీలో ఆయన ప్రచారం చేశారు. పండక్కో... పబ్బానికో వచ్చే నాయకులకు ఓటు వేస్తారో... స్థానికంగా ఉన్న తనకు ఓటు వేస్తారో నిర్ణయించుకోవాలని కోరారు. కరోనా కాలంలోనూ కుటుంబంతో పాటు కుప్పంలోనే ఉంటూ సేవ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన తండ్రి చంద్రమౌళి ఆశయ సాధన కోసం వచ్చానని, 70 వేల మంది తన తండ్రికి గత ఎన్నికల్లో ఓట్లు వేశారని గుర్తుచేశారు. సీఎం తనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మరింత బాధ్యత పెంచారని, తనను గెలిపించి కుప్పం ప్రజల రుణం తీర్చుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. చంద్రబాబుకు డబ్బు, కులం, వంటి ఎన్నో బలాలు ఉన్నాయని, తనకు జగన్‌మోహన్‌రెడ్డి, కుప్పం ప్రజలు తప్పా వేరే బలం లేదన్నారు. తన కోసం కుటుంబ మొత్తం మీ ముందుకు వచ్చిందని, కుప్పం ప్రజలు మంచేదో... చెడోదో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వనిత, నాయకుడు హెచ్‌ఎం మురుగేష్, శీను, శరవణ, వెంకటేష్, మల్లప్ప, స్థానికులు పాల్గొన్నారు.


ప్రచార కరపత్రం అందజేస్తున్న దుర్గ


మహిళకు అభివాదం చేస్తున్న భరత్


భరత్‌కు హారతి ఇస్తున్న మహిళ

గెలిపించే బాధ్యత మీదే!


ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పావనీగౌడ

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి పావనీగౌడ

వి.కోట: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు కొనసాగి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని ఓటర్లను ఎమ్మెల్యే సతీమణి పావనీగౌడ కోరారు. శుక్రవారం ఆమె మండలంలోని ముదరందొడ్డి పంచాయతీలోని బాలింత్రాల బండ,మద్దిమాకులపల్లె, ఏడుచూట్లకోట, చింతకాయలబండ, రామతీర్థం గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి మాట్లాడారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి తన భర్తతోపాటు ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని అభ్యర్థించారు. తన భర్త ఐదేళ్ల పాలనలో ఎన్నో పర్యాయాలు గ్రామాలకు వచ్చి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించారని, ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి పిలిచేంతగా ప్రజలతో మమేకమయ్యారన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా ప్రజలతో ఇలా కలిసిన దాఖలాలు లేవని, టీడీపీ నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల ముందుకు ప్రత్యక్షమవుతూంటారన్నారు. ప్రజలు టీటీడీకి తగిన గుణపాఠం మళ్లీ చెప్పాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ యువరాజు సర్పంచ్ దామోదరం, నాయకులు సేట్, కుమార్, నరేంద్ర, బాబు, భూపతి, సురేష్, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీని గెలిపించాలని అభ్యర్థిస్తున్న పావనీ గౌడ

సర్పంచ్ ప్రచారం

ఎమ్మెల్యే వెంకటేగౌడను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వి.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ పీఎస్ లక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు స్థానిక సత్యసాయినగర్, కన్యకాపరమేశ్వరి వీధి, అంబేడ్కర్ నగర్, చాడేపల్లెలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం చేశారు.

పులివెందులతో సమానంగా అభివృద్ధి

పుంగనూరు: పులివెందులతో సమానంగా పుంగనూరును అభివృద్ధి చేశామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మే 13న జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం పట్టణంలోని ఎన్‌ఎస్.పేట, బీడీకాలనీ, దాసరి, మురిగిమఠం, అలంకార్ థియేటర్ వీధుల్లో, రామసముద్రం రోడ్డు ప్రాంతాల్లో గడప గడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. ప్రచారంలో తొలిసారిగా పార్టీలో చేరిన శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.


పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి ప్రచారం చేస్తున్న శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డి

పల్లె ముంగిట పాలన

- అందుబాటులో సచివాలయాలు
- గ్రామాల్లో పట్టణ వాతావరణం
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



బైరెడ్డిపల్లెలో నిర్మించిన సచివాలయ భవనాలు

బైరెడ్డిపల్లె: సంచలనాలకు కేంద్ర బిందువైన ఈ ప్రభుత్వం పల్లె ముంగిటకే పాలన తెచ్చి గ్రామీణుల ఇబ్బందులను తొలగించింది. మొక్కుబడిగా కాకుండా...ఇతర రాష్ట్రాలు సైతం ఔరా! అనేలా భవనాల నిర్మాణాలు, సిబ్బంది నియామకం, సౌకర్యాల కల్పన ఇత్యాది వాటితో పాటు నిత్యం పర్యవేక్షణ సాగించేలా చర్యలు తీసుకుంది. ఫలితంగా ఒకప్పుడు ప్రభుత్వ సేవల కోసం మండల కేంద్రాలకు పరుగులు తీసే ప్రజలు ఇప్పుడు పల్లె ముంగిటే అన్నీ పొందుతున్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు, బల్క్ మిల్క్ కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీల భవనాల ఏర్పాటుతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడం విదితమే. గ్రామ సచివాలయ వ్యవస్థతో పాలనలో కొత్త శకం ప్రారంభమైంది. పలు రకాల కార్యాలయాల ఏర్పాటుతో పాలన వికేంద్రీకరణలో ఆదర్శంగా నిలిచింది. మండల పరిధిలో 21 పంచాయతీలకు గాను 19 సచివాలయాల నుంచి సేవలు అందుతున్నాయి.

గడప వద్దకే సంక్షేమ ఫలాలు

గ్రామ సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఆరోగ్య ఉపకేంద్రాలు, బల్క్‌మిల్క్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీలకు సంబంధించి కార్యాలయాల ఏర్పాటుతో గ్రామాల్లో పట్టణ వాతావరణం నెలకొంది. ఆయా భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలు సేకరించి, కోట్లాది రూపాయల వ్యయంతో వీటిని నిర్మించడంతో ఇప్పుడు ఇబ్బందులు లేకుండా అన్ని సేవలు పొందుతున్నామని ప్రజానీకం అంటోంది.

ఒకప్పుడు అంతా అవినీతి మయం



ఒకప్పుడు అవినీతి రాజ్యమేలేది. కేవలం కొందరి కోసమే అన్నట్టు పథకాలు అమలు చేసేవారు. ప్రజలకు ఉపయోగపడని పథకాలు అమలు చేసి జేబులు నింపుకునేవారు. దీంతో గత ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో అన్ని సేవలు గడపవద్దకే అందుతుండటంతో సంతోషంగా ఉన్నారు.
–రామక్రిష్ణప్ప, లక్కనపల్లె

పూర్తిస్థాయిలో సేవలు



గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకే కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించడంతో పలు సేవలు అందుతున్నాయి. గతంలో ఇలా ఎన్నడూ లేదు. మండల కేంద్రాలకు పరుగులు తీసేవాళ్లం. ఇప్పుడు గ్రామాల అభివృద్ధి, ఈ స్థాయిలో కృషి చేయడం వలనే సాఫీగా అందుతున్నాయి. –సోమరామిరెడ్డి, కమ్మనపల్లె

ఈ ప్రభుత్వంలోనే అభివృద్ధి



కొన్నేళ్ల ముందు సమస్యల పరిష్కారం కోసం వ్యయప్రయాసాల కోర్చి మండల కేంద్రానికి వెళ్లే వాళ్లం. ఈ ప్రభుత్వంలో ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయి. సచివాలయ ఉద్యోగులు గ్రామాల్లోనే అందుబాటులో ఉండటంతో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమవుతున్నాయి.
–హేమచంద్ర, కామినేపల్లె

గ్రామీణ రహదారులకు మోక్షం



ప్రస్తుత ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాల రహదారులు బాగుపడ్డాయి. వ్యవసాయోత్పత్తులను మార్కెట్లకు తరలించాలంటే గుంతలు పడ్డ రోడ్లలో ఇబ్బందులు పడేవాళ్లం. రోడ్లు బాగా వేయడంతో ఇప్పుడా అగచాట్లు లేవు.
– సుబ్రమణ్యం, కడతట్లపల్లె

జోరుగా...హుషారుగా..

బైరెడ్డిపల్లె: మండలంలోని తీర్థం సచివాలయ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల ప్రచారం జోరుగా..హుషారుగా నిర్వహించారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు పార్టీకతీతంగా అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యేగా వెంకటేగౌడ, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని కరపత్ర ప్రచారం చేశారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచులు రాజప్ప, వెంకటేష్, దేవేంద్రరెడ్డి, బాలక్రిష్ణగౌడు, రమణారెడ్డి, జ్యోతమ్మ ఎంపీటీసీలు రవీంద్రమ్మ, నాగరాజు, వినాయకం పార్టీ నేతలు కేశవులు, బాలాజీ, ప్రవీణ్ కుమార్, మునెప్పగౌడు, తబ్రాజ్, ఫైజుల్లా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం:మండలంలోని అన్ని పంచాయతీ గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారాలను నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ముమ్మరం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలను అందజేసి ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటేసి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, వెంకటేగౌడను మళ్లీ గెలిపించాలని కోరారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బైరెడ్డిపల్లె: కైగల్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ



బైరెడ్డిపల్లె: తీర్థంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, గంగవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



మాట్లాడుతున్న పెద్దిరెడ్డి

సదుం: ఎన్నికలు ముగిసే దాకా అందరూ కష్ట పడి మండలంలో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి సూచించారు. స్థానిక ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో 18 పంచాయతీల పరిధిలోని పార్టీ నేతలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ప్రతి బూత్‌లోనూ అధిక మెజారిటీ వచ్చేలా పనిచేయాలని ఆయన సూచించారు. పోలింగ్ రోజున అధిక శాతం ఓట్లు నమోదు అయ్యేలా ఇప్పటినుంచే కసరత్తు చేయాలన్నారు. ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, బోయకొండ ఆలయ కమిటీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, యూత్ కన్వీనర్ వినోద్, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, ఖమ్రుద్దీన్, మస్తాన్, ఇమ్రాన్, సయ్యద్‌బాషా, అయ్యప్ప రెడ్డి, పుట్రాజు, శివారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ అనుచిత వ్యాఖ్యలతో వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

ఐరాల: మండలంలోని కాణిపాకం పంచాయతీలో పనిచేస్తున్న 9 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవలందిస్తున్న మాపై విపక్ష నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలకు రాజీనామా చేసినట్లు తెలిపారు. గ్రామంలో నిస్వార్థ సేవలందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న మాపై టీడీపీ, జనసేన నిందారోపణలు చేయడం దుర్మార్గమన్నారు. ఇకపై ప్రజాప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని వెల్లడించారు.

దళితుల శ్మశాన వాటిక దురాక్రమణ



శ్మశానాన్ని పరిశీలిస్తున్న నేతలు

పుంగనూరు: పట్టణంలోని ఎంబీటీ రోడ్డులో ఎంఎం పెట్రోల్ బంకు వద్ద గల దళితుల శ్మశాన వాటిక శుక్రవారం దురాక్రమణకు గురైంది. దీనిపై దళిత నేతలు రాజు, పెంచుపల్లి కృష్ణప్ప, శ్రీనివాసులు కలిసి శ్మశాన వాటిక దురాక్రమణను అడ్డుకున్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఏడు నామినేషన్ల తిరస్కరణ

పూతలపట్టు: అసెంబ్లీ ఎన్నికల కీలకమైన నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. శుక్రవారం పూతలపట్టు నియోజవర్గంలో అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన చేపట్టారు. మొత్తం 31 నామినేషన్లు దాఖలుచేయగా..ఇందులో 7 నామినేషన్ పత్రాలు తిరస్కరణకు గురయ్యాయి. వివిధ కారణాలతో వీటిని తిరస్కరించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

నేడు ముంగరమడుగులో ఎన్నికల ప్రచారం

బంగారుపాళెం: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా శనివారం ముంగరమడుగు, జంబువారిపల్లె పంచాయతీలలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 6.30 గంటలకు ముంగరమడుగు, సాయంత్రం 5 గంటలకు జంబువారిపల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

సంకటహర గణపతి వ్రతం

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో శుక్రవారం సంకటహర గణపతి వ్రతం నిర్వహించనున్నట్లు ఈఓ వెంకటేశ్వరులు తెలిపారు. ఉదయం 10 నుంచి 11 గంటలకు వరకు, సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు వ్రతం జరుగుతుందన్నారు. అలాగే రాత్రి 7 గంటలకు స్వర్ణ రథోత్సవం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

పాలిసెట్‌కు సర్వం సిద్ధం

పలమనేరు: పలమనేరులో శనివారం నిర్వహించనున్న పాలిసెట్‌కు సర్వం సిద్ధం చేసినట్టు కో–ఆర్డినేటర్ డాక్టర్ మహమూద్ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో 1463 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ నిర్వహించే పరీక్షకు విద్యార్థులు ఆయా కేంద్రాలకు పది గంటలకల్లా చేరుకోవాలని తెలిపారు.

పులివెందులతో సమానంగా అభివృద్ధి

- రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయండి
- పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- ఇంటింటా కరపత్ర ప్రచారం



పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి ప్రచారం చేస్తున్న శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డి

పుంగనూరు: పులివెందులతో సమానంగా పుంగనూరును అభివృద్ధి చేశామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మే 13న జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం పట్టణంలోని ఎన్ఎస్.పేట, బీడీకాలనీ, దాసరి, మురిగిమఠం, అలంకార్ థియేటర్ వీధుల్లో, రామసముద్రం రోడ్డు ప్రాంతాల్లో గడప గడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు కర్పూర హారతులు పట్టి నీరాజనాలు పలికారు. మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి అభివాదం చేసి పెద్దిరెడ్డి కరపత్రాలు పంపిణీ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్లగా పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వేల కోట్ల రూపాయలు విడుదల చేయడంతో పుంగనూరు పులివెందులతో సమానంగా అభివృద్ధి చెందిందన్నారు. ఇంతటి అభివృద్ధి కార్యక్రమాలను ఐదేళ్లలో చేపట్టిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. కూటమి అభ్యర్థులకు ఓట్లు వేస్తే మతోన్మాదం చెలరేగిపోతుందన్నారు. హిందూ, ముస్లిం, క్రిష్టియన్లు సోదరభావంతో జీవిస్తున్నారని, దీనికి విఘాతం కలుగుతుందన్నారు. మాయమాటలతో ఎన్నికలలో ప్రజలను మోసగించేందుకు వచ్చే వారికి తగిన గుణపాఠం నేర్పాలన్నారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. ప్రచారంలో తొలిసారిగా పార్టీలో చేరిన శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, మైనారిటీ నాయకుడు ఎంఎం.మహ్మదాలి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్, వార్డుల నాయకులు, కౌన్సిలర్లు ప్రచారంలో పాల్గొన్నారు.



పార్టీ నేతలతో కరపత్ర ప్రచారం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి



పెద్దిరెడ్డికి నీరాజనాలు పడుతున్న మహిళలు

సంక్షేమ సారథికి అండగా నిలవండి



కరపత్రాన్ని అందజేస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్, శైలజాచరణ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి

- పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

ఐరాల: పేద ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని పుల్లూరు పంచాయతీలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సునీల్ మాట్లాడుతూ చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమానికి నీళ్లొదిలినట్లే అనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ 58 నెలల కాలంలో జగనన్న అందించిన సంక్షేమాన్ని, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఇద్దరూ ప్రజలను సోమరులు చేస్తున్నారంటూ విమర్శించారని, తీరా ఎన్నికల సమయానికి అదే సంక్షేమాన్ని తాము కూడా ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు నిన్ను నమ్మం బాబూ అంటున్నా మరోసారి మోసం చేయడానికి కూటమితో జతకట్టి చంద్రబాబు ప్రజల్లోకి వస్తున్నాడని చెప్పారు. ప్రతి ఇంటికీ మంచి చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు, ఎమ్మెల్యేగా తనకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, మహిళ, శిశు సంక్షమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్‌రెడ్డి, జెడ్పీటీసీ సుచిత్ర, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దేవేంద్రరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ మునిరత్నం, కో–ఆప్షన్ మెంబర్ హారూన్, నేతలు మోహన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, హావీష్‌రెడ్డి, దొరబాబు, శేషాద్రి, రామచంద్ర, బెనర్జీరెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు.

నేడు సునీల్ ఎన్నికల ప్రచారం

ఐరాల: మండలంలోని 35 యర్లంపల్లెలో శనివారం ఉదయం 6.30 గంటలకు పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం



బంగారుపాళెం: జిల్లేడుపల్లెలో ప్రచారం చేస్తున్న నేతలు

- సునీల్‌కుమార్, రెడ్డెప్పలను గెలిపించాలని కరపత్రాలతో అభ్యర్థన

బంగారుపాళెం: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండల నాయకులు జిల్లేడుపల్లె, మంగళపల్లె గ్రామ పంచాయతీలలో జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు సర్దార్, మహిళా రాష్ట్ర కార్యదర్శి జ్యోతీశ్వరి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర డైరెక్టర్ హిమబిందు, పార్టీ మండల పరిశీలకులు గాంధీబాబు, సర్పంచ్ భారతి, ఎంపీటీసీ సభ్యుడు శంకర్‌రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్ కుమార్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతిరాజు, పార్లమెంటరీ కార్యదర్శి ఆర్‌కే రఘు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు దొరస్వామి, మండల యూత్ అధ్యక్షుడు జగదీష్, మైనారిటీ నాయకుడు ముబారక్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పాలాక్షిరెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ వచ్చే ఎలచ్చన్లకే కనిపిస్తారేమో..!

'ఎవరబ్బా వీళ్లంతా?..వీళ్లు టీడీపీ ప్రచారానికి వచ్చార్లే..ఐదేండ్లకు ముందు వచ్చినోళ్లు మళ్లీ ఇప్పుడు వచ్చారా?.. అంతేకదా..! ఎలచ్చన్లు ఉంటేనే గదా వాళ్లు కనబడేది?.. ఇట్లాంటోళ్లను నమ్మి ఎట్టా ఓటేసేది? ఏదైనా సమస్యో.. మంచో, చెడో చెప్పాలంటే యాడికి పోవాల? వీరు యాడుంటారో మనకెట్లా తెలిసేది? అంతే కదా..ఎలచ్చన్లు అయిపోతే ఈళ్లు మనకెందుకు కనబడతారు? మనకు పెద్దిరెడ్డి ఉండాడు కదా..ఏదో ఒక కార్యానికి..అభివృద్ధి పనులు మొదలు పెట్టేదానికి పెద్దాయన వస్తానే ఉంటాడు. అందరితో మాట్లాడుతానే ఉంటాడు. లేకపోతే మనూర్లో పార్టీ వాళ్లకి చెప్పినా పనులు చేసి పెడతారు. ఇట్లాంటోళ్లని కాదని..ఎలచ్చన్లకు మాత్రం కనబడే వారికి ఎవరు ఏస్తారబ్బా ఓటు? అని ముగించాడు. మండలంలోని చెరుకువారిపల్లెలో టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. అక్కడ గ్రామంలో ఇద్దరు వృద్ధుల నడుమ ఓ దుకాణం వద్ద ఆసక్తికరంగా సాగిన సంభాషణ ఇది. ప్రజల మనసుల్లో ఏముందో వారి సంభాషణ చెప్పకనే చెబుతోంది.

– సదుం

భానుడి భగభగ.. జనం విలవిల



నిర్మానుష్యంగా జాతీయ రహదారి

బంగారుపాళెం: రోజురోజుకూ ఎండ తీవ్రత ఎక్కువవుతుండడంతో జనం విలవిల లాడుతున్నారు. ఎండలు మండిపోతుండడంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండకు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి. ఉదయం 11 గంటలకే మండలంలోని ప్రధాన రహదారులు నిర్మానుష్యమవుతున్నాయి. భారీ వర్షాలు కురిస్తేతప్ప వేసవిలో ఉపశమనం ఉండదని అంటున్నారు. మే నెలలో మరింత ఎండ తీవ్రత ఎక్కువగా ఉండబోతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అవసరమైతే తప్ప ఇళ్లల్లో నుంచి బయటకు రాకూడదని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. బయట వెళ్లేటప్పుడు గొడుగు, టోపీలు ధరించాలంటున్నారు.



ఎండకు గొడుగు నీడన వెళ్తున్న మహిళ

పెద్దాయన, మిథున్‌ను గెలిపిద్దాం



దాదేపల్లెలో ఇంటింటా ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి

చౌడేపల్లె: పుంగనూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిలను రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి కోరారు. శుక్రవారం దాదేపల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, మండల పార్టీ కన్వీనర్ అంజిబాబు, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, నేతలు మిద్దింటి కిషోర్‌బాబు, డాక్టర్ హరిబాబు, చెంగారెడ్డి, అల్తాఫ్, సాదిక్, వెంకటరెడ్డి, సినిమా రాజారెడ్డి, షఫీ, చిన్నా, సనావుల్లా, అనీష్, వెంకటరమణ పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మతుకువారిపల్లె, ఎల్లంకివారిపల్లె పంచాయతీలలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా కరపత్రాలు పంచుతూ వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో విరూపాక్షి జయచంద్రారెడ్డి, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, గోవిందరెడ్డి, ఆనంద, సైపుల్లా, రాజమూర్తి, క్రిష్ణమూర్తి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: మండలంలోని రెడ్డివారిపల్లె, గొంగివారిపల్లె పంచాయతీల పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలు పంచారు. మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్‌లు హనుమంత రెడ్డి, నర్మద, నేతలు నారాయణరెడ్డి, అమరరెడ్డి, సాకేతరెడ్డి, సురేష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటస్వామి, శివ, శ్రీనివాసులు, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: సాధారణ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రాజీనామా చేసిన వలంటీర్లు ఆ పార్టీ నేతలతో కలిసి రొంపిచెర్లలో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. వలంటీర్లు మాట్లాడుతూ మాపై చంద్రబాబునాయుడు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో తమ పదవులకు రాజీనామా చేశామని తెలిపారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల మాయమాటలకు మోసపోవద్దని ఓటర్లకు చెప్పారు. ప్రతినెలా ఒకటవ తేదీన పెన్షన్ ఇంటికి రావాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. అలాగే బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలో కూడా ఎన్నికల ప్రచారం చేశారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు నీలోఫర్, చెంచురెడ్డి, కరీముల్లా, నాగిశెట్టి రెడ్డెన్న, మల్లికార్జునరెడ్డి, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, గఫర్, కోటా వెంకటరమణ, విజయభాస్కర్‌రెడ్డి, సైపుల్లాఖాన్, ముజీబ్ పాల్గొన్నారు.



పులిచెర్ల(కల్లూరు): మతుకువారిపల్లెలో నేతల ప్రచారం



సదుంలో ప్రచారం చేస్తున్న ఇందిరమ్మ,



సదుంలో ప్రచారం చేస్తున్న నేతలు



రొంపిచెర్లలో నేతల ప్రచారం



బొమ్మయ్యగారిపల్లెలో ప్రచారం

ఎన్నికలపై అవగాహన

రామకుప్పం: వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలపై మండలంలోని బల్లలో శుక్రవారం సాయంత్రం డీఎస్పీ శ్రీనాథ్ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఓటింగ్‌కు అందరూ సహకరించాలన్నారు. ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు వేయాలన్నారు. ఓటర్లకు తామున్నామంటూ పోలీసులు భరోసా కల్పించారు. అలాగే ఎన్నికలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కుప్పం రూరల్ సీఐ ఈశ్వర్‌రెడ్డి, ఎస్ఐ శివకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనాథ్